# ఖమ్మంలో సిపిఐ ర్యాలీ

-పాల్గొన్న అజీజ్‌పాషా




2లో

www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శుక్రవారం | 08 | ఆగస్టు | 2025
పేజీలు : 8

# కదిలిన పల్లెలు, బరువువెక్కిన గుండెలు

-అశ్రునయనాల నడుమ సిపిఐ నేత అయోధ్య అంతిమయాత్ర
-కదిలొచ్చిన జనం, కన్నీరుపెట్టిన నేతలు
-జనసంద్రమైన రామానుజవరం







ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : కమ్యూనిస్టు పోరాట యోధుడు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య అంతిమ వీడ్కోలు గురువారం అశ్రునయనాల నడుమ సాగింది. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివ రావు, జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషాలు అయోధ్య భౌతి కకాయంపై ఎర్రజెండాను కప్పి పూల మాలలు వేసి జోహార్లు అర్పించారు.

మిగతా 2లో..

## సామ్రాజ్యవాదంపై
# పెల్లుబికిన నిరసన

-ఖమ్మంలో పాలస్తీనా సంఘీభావ ర్యాలీకి కదిలొచ్చిన జనం
-కిటకిటలాడిన వైరా రోడ్డు.. జెడ్పి సెంటర్

సెంటర్ స్ప్రెడ్




## వైరా మున్సిపాలిటీలో
# దారి మళ్లిన జనరల్ ఫండ్..!

-ప్రైవేటు ఖాతాలకు రూ. 80 లక్షలు బదలాయింపు
-ఖమ్మం యాక్సెస్ బ్యాంకులో నగదు డ్రా చేసిన అకౌంటెంట్
-ప్రత్యేకాధికారికి తెలియకుండానే నిధుల మళ్లింపు




ప్రజాపక్షం/ ఖమ్మం : వైరా మున్సిపాలిటీలో జనరల్ ఫండ్ నిధులకు రెక్కలొచ్చాయి. ప్రజా ఉపయోగ పనులకు ఖర్చు చేయాల్సిన డబ్బు ప్రైవేటు వ్యక్తుల ఖాతాల్లో జమ అయింది. లక్షలాది రూపాయలు దారి మళ్లడంతో మున్సిపాలిటీ సిబ్బంది అవినీతి బాగోతం మరోసారి బయటపడింది. అదనపు కలెక్టర్ శ్రీజ వైరా మున్సిపాలిటీకి ప్రత్యేకాధికారిగా ఉండగా రూ. 80 లక్షల నిధులను దారి మళ్లించారంటే సిబ్బంది

మిగతా 2లో..

# కదిలిన పల్లెలు, బరువువెక్కిన గుండెలు

(మొదటిపేజీ తరువాయి)

సూర్యపేటలో బుధవారం వేకువ జామున ప్రమాదానికి గురై తుదిశ్వాస విడిచిన ఆయనను ముందుగా ఖమ్మం జిల్లా సిపిఐ కార్యాలయానికి, ఆతర్వాత కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యాలయానికి, అటు నుండి నేరుగా మణుగూరు సిపిఐ కార్యాలాయానికి తరలించిన విషయం విధితమే. ఆయన మృత దేహాన్ని సందర్శనార్ధం ఉంచి అక్కడ్నుంచి రాత్రి 10 గం.లకు అయోధ్య స్వగ్రామమైన రామానుజవరంకు చేర్చారు. గురువారం అశ్రునయాల నడమ బరువెక్కిన గుండెలు, కన్నీటిధారలతో అంత్యక్రియలు జరిగాయి.

### జనసంద్రమైన రామానుజవరం...

అయోధ్య స్వగ్రామమైన రామానుజవరం జనసంద్రమైంది. తన అభిమాన నాయకున్ని చివరి చూపు చూసేందుకు వేలాదిగా జనం తరలివచ్చారు. ఆయోధ్య మృతదేహంపై ఎర్రజెండా, పూల మాలలు వేసి ప్రియ నేతకు కన్నీటి నివాళ్లు అర్పించారు. రాష్ట్రంతోపాటు జిల్లా నలు మూలల నుండే కాకుండా ఆయనకు సుపరిచితులుసైతం అయోధ్యను కడసారి చూసేందుకు బారులుతీరారు. అయనతో పాటు ఇంతకాలం కమ్యూనిస్టు ఉధ్యమంలో కొనసాగిన వారు, సమకాలీకులు జోహార్ అయోధ్య అంటూ నినాదాలు చేస్తూ కన్నీటి పర్యంత మయ్యారు. ప్రధానంగా పినపాక నియోజవర్గవ్యాప్తంగా పల్లెలు అయోధ్య వద్దకు కదిలాయి. తాము ఇప్పుడు ఆయా గ్రామాల్లో ఉంటున్నామంటే సిపిఐ పోరాటాల ఫలితమే అని గుర్తు చేసుకుంటూ పార్ధీవ దేహాన్ని చూసి బోరున విలపించారు.

### పలువురి నివాళి...

సిపిఐ నేత అయోధ్యకు సిపిఐ జాతీయకార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, ఆంధ్రప్రదేష్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునీర్ తో పాటు భద్రాచలం ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావు, పినపాక మాజీ ఎంఎల్ఏ రేగా కాంతారావు, సిపిఎం రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ,కాంగ్రెస్, బిఆర్ఎస్, టిడిపి, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, సిపిఐ అనుబంధ మహిళా సంఘం, ఏఐటియూసి అనుబంధ సంఘాలైన హామాలీ, బొగ్గు ముఠా సంఘం, సింగరేణి లారీ యూనియన్ నాయకులు, గిరిజన సంఘాలతో పాటు పలువురు ఘన నివాళ్లర్పించారు.

### కంటతడి పెట్టిన నేతలు...

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య మృతదేహాన్ని చూసి సిపిఐ నేతలతో పాటు పలువురు కంటతడిపెట్టారు. ప్రధానంగా సిపిఐ నేతలు చాడా వెంకటరెడ్డి, కూనంనేని సాంబశివరావు, సాబీర్ పాషాలు వారితో ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకుంటూ ఒక్క సారిగా భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. అదే విధంగా ఆయనతో గతంలో కలిసి పనిచేసి వివిధ పార్టీల్లో ఉన్న నాయకులు సైతం అయోధ్యతో ఉన్న సంత్సంబంధాలను గుర్తు చేసుకున్నారు. ఏదైనా ప్రజా సమస్యపై పోరాటాన్ని మొదలుపెడితే ఆ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు వదిలిపెట్టేవారు కాదని, ఆ సమస్య కోసం ఎందాకైన తెగించి పోరాటం చేసే వారని, ఆయన లేని లోటు ఎవ్వరూ తీర్చలేరని, కమ్యూనిస్టు పార్టీ మంచి పోరాట యోధున్ని, ఉధ్యమ కెరటాన్ని కోల్పోయిందన్నారు.

### వేలాది మందితో అంతిమయాత్ర...

సిపిఐ నేత బొల్లోజు అయోధ్య అంతిమ యాత్ర వేలాది మందితో సాగింది. సుమారు నాలుగు కిలోమీటర్ల దారిపోవడునా జనం కన్నీటి నిరాజనాలు అర్పించారు. ఈ సందర్భంగా అంతిమయాత్రలో అయోధ్య చిత్రపటానికి యువత పాలాభిషేకం చేశారు. డప్పు వాయిధ్యాలు, ఎర్రజెండాలు, విప్లవగీతాలు, జన జోహార్లతో అంతిమయాత్ర రహదారి మార్మోగింది. ఏటూరునాగారంమణుగూరు ప్రధాన రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సుమారు 40 ఏళ్లపాటు అనేక నిర్భంధాలను ఎదుర్కొని, అనేక ఆటుపోట్ల నడుమ ఈ ప్రాంతంలో బలమైన ఉధ్యమాని నిర్మించిన సిపిఐ నిబంధత గల నేత బొల్లోజు అయోధ్య లేడని నిజాన్ని ఇక్కడి జనం నమ్మలేకుండా ఉన్నారు. మొన్నరాత్రే ఆయనతో చాలా విషయాలు చర్చించామంటూ కొందరు, రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ విధివిధాలకు కట్టుబడి పనిచేయాలంటూ దిశా నిర్ధేశం చేశారని సహచరులు చెప్పుకుంటూ కంటపడిపెట్టారు. గతంలో పలుమార్లు ప్రమాదానికి గురై మృత్యుజయుడైన అయోధ్య సూర్యాపేట ప్రధాన రహదారిపై చోటు చేసుకున్న ప్రమాదంలో విగత జీవిగా మారారు. అయోధ్య మరణ ఈ ప్రాంత ఉధ్యమానికి తీరనిలోటని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని, అదే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అంటూ నేతలు పిలుపునిచ్చారు.

# వైరా మున్సిపాలిటీలో దారి మళ్లిన జనరల్ ఫండ్..!

(మొదటిపేజీ తరువాయి)

చేతివాటం ఏ స్థాయిలో ఉందో అవగతమవుతుంది. ఈ మొత్తం వ్యవహారం వెనక అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో పాటు మున్సిపల్ అకౌంటెంట్ ఉన్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. వివరాల్లోకి వెళితే... వైరా మున్సిపాలిటీకి రెండున్నర కోట్ల రూపాయలు జనరల్ ఫండ్ జమ అయింది. ఈ నిధుల నుండి అకౌంటెంట్‌గా విధులు నిర్వహించిన వ్యక్తి ఖాతాకు రూ. 80 లక్షలు దారి మళ్లించారు. అక్కడి నుంచి ఇతరుల ఖాతాల్లోకి కొంత సొమ్ము బదలాయించినట్లు సమాచారం. అకౌంటెంట్ ఖమ్మంలో ఉన్న యాక్సెస్ బ్యాంకు నుంచి వ్యక్తి గత చెక్ ద్వారా డబ్బులు డ్రా చేసినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. అతని వద్ద నుంచి నలుగురు అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఖాతాల్లోకి వెళ్లినట్లు తెలుస్తుంది. వైరా మున్సిపాలిటీలో నిధుల మళ్లింపు వ్యవహారంతో మున్సిపాలిటీలో జరుగుతున్న మరో అవినీతి బాగోతం బయటపడింది. మున్సిపాలిటీ అభివృద్ధికి వినియోగించాల్సిన నిధులను దారి మళ్లించడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంలో వైరా పంచాయతీగా ఉన్నప్పుడు అనుమతుల పేరుతో కోట్ల రూపాయల అక్రమ వసూళ్లు జరిగాయి. మున్సిపాలిటీగా మారిన తర్వాత సైతం వైరాలో అవినీతి చీడ వదలడం లేదు. అభివృద్ధి పనులకు వినియోగించాల్సిన నిధులు వ్యక్తుల ఖాతాల్లోకి ఎలా దారి మళ్లాయన్న ప్రశ్నకు కమిషనర్ వద్ద సమాధానం లేదు. సిన్సియర్ అధికారిగా పేరు ఉన్న అదనపు కలెక్టర్ ప్రత్యేకాధికారిగా ఉన్న వైరా మున్సిపాలిటీలోనే నిధులు దారి మళ్లడం చర్చకు దారి తీస్తుంది. ప్రత్యేకాధికారికి ఏ మాత్రం అనుమానం రాని రీతిలో నిధుల దారి మళ్లింపు జరిగినట్లు తెలుస్తుంది. ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరిపితే వీటితో పాటు వైరా మున్సిపాలిటీలో జరుగుతున్న మొత్తం అవినీతి గుట్టు రట్టవుతుంది.

## ఇల్లందులపాడు సెక్టార్‌లో తల్లిపాల వారోత్సవాలు

ప్రజాపక్షం/ఇల్లందుః ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం ఇల్లందు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఇల్లందులపాడు సెక్టార్‌లో సివిల్ లైన్ ఏరియా , నెహ్రూ నగర్ అంగన్వాడీ సెంటర్లలో సీమంతము, అక్షరభ్యాసము కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందులపాడు హెచ్‌వి సంపూర్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ తల్లి ముర్రుపాలు తప్పనిసరిగా పిల్లలకు అందేలా చూడాలని తల్లిపాలలో సంపూర్ణమైన పోషకాలు అన్ని ఉంటాయని, బిడ్డలకు వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ పరంగిణీ, ఎఎన్ఎం అరుణ ఆశాలు ఉమాదేవి , కరుణ, రేణుకా, తల్లులు, అంగన్‌వాడీ టీచర్లు, సక్కుబాయి, నాగలక్ష్మి , లక్ష్మి కాంతం, అరుణ, మణి, సుశీల గ్రామస్తులు పాల్గొన్నారు.

## దారి తప్పిన గ్రామ సమాఖ్య నిధులు

**-కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ**

**-సూత్రధారులు, పాత్రధారులు ఎవరన్న దానిపై విస్తృత చర్చ**

ప్రజాపక్షం/ ఖమ్మం/ బోనకల్ : గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను కోటీశ్వరులను చేయాలనే తలంపుతో పని చేస్తున్న ప్రభుత్వ లక్ష్యం కొందరి కారణంగా నీరుగారిపోతుంది. స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసి అన్ని రంగాల్లో మహిళలు రాణించేవిధంగా తీర్చిదిద్దాలన్న తలంపుతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు మహిళా సంఘాల నిరాక్షరాస్యత, గ్రామదీపికల చేతి వాటం కారణంగా నీరుగారిపోతుంది. బోనకల్ మండలంలోని గోవిందాపురం (ఎ) గ్రామానికి చెందిన పొదుపు మహిళా సంఘాల సభ్యులు తమ గ్రూపుల్లో నిధులు దారి మళ్లాయని వాటిపై విచారణ చేపట్టాలని మండల కార్యాలయంలోని స్త్రీశక్తి భవన్‌కు చేరుకున్నారు. ఏపిఎం అందుబాటులో లేకపోవడంతో ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించిన ఏపిఎం ఫోన్ అందుబాటులోకి కూడా రాలేదు. మహిళలు ఏపిఎం తీరును నిరసించారు. తప్పడు లెక్కలు రాస్తూ గ్రామదీపికలు పెద్ద మొత్తంలో డబ్బులు మింగేస్తున్నారని ఆరోపించారు. క్లస్టర్ సిసి గ్రామదీపిక లెక్కలు చెప్పకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడింది. గ్రామ సమాఖ్యలకు సంబంధించి నెల నెల పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు కార్యాలయాలకే పరిమితం కావడంతో నిధులు పక్కదారి పడుతున్నాయన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పలు గ్రామాల్లో కొందరి చేతి వాటం మహిళా సమాఖ్యల పట్ల శాపంగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మండల మహిళా సమాఖ్యపై విచారణ జరిపించాలని మహిళలు డిమాండ్ చేశారు. ఈ విషయమై ఏపిఎం వెంకటేశ్వర్లును వివరణ కోరగా ఆళ్లపాడు (ఎ) గ్రామానికి సంబంధించి విచారణ చేపడతామని అప్పటి వరకు గ్రామదీపికను విధులకు దూరంగా ఉంచుతామని ఆయన తెలియజేశారు.

# ఖమ్మంలో సిపిఐ ర్యాలీ

ప్రజాపక్షం/ ఖమ్మం : పాలస్తీనా సంఘీభావ ర్యాలీకి మద్దతుగా సిపిఐ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రం నుండి జెడ్పి వరకు ఈ ర్యాలీ జరిగింది. ర్యాలీలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అజీజ్‌పాషా, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్‌కె జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్ధినేని కర్ణకుమార్, అజ్మీర రామ్మూర్తి తదితరులు నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా అజీజ్‌పాషా మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రోద్బలంతోనే పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు చేస్తుందని ఆరోపించారు. మానవత్వాన్ని మరిచి ఇజ్రాయిల్ గాజాలో మానవ నివాస ప్రాంతాల్లో బాంబు దాడులు చేస్తుందని ఆయన ఆరోపించారు. తక్షణం యుద్ధాన్ని నిలిపి వేయాలని అజీజ్‌పాషా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి , రావి శివరామకృష్ణ, పుచ్చకాయల కమలాకర్, తోట రామాంజనేయులు, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, జాగర్లమూడి రంజిత్‌కుమార్, మిడికంటి చిన్నవెంకటరెడ్డి, యానాలి సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 11న నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించాలి

ప్రజాపక్షం/ బోనకల్ : బోనకల్ మండలంలో ఈనెల 11న నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించాలని మండల టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు. గురువారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా 1వ సంవత్సరం నుండి 9 సంవత్సరాల లోపు పిల్లలందిరికీ ఆల్బెండజోల్ మాత్రలను వేయటం జరుగుతుందని, మండలంలోని జూనియర్ కళాశాల, 46 ప్రభుత్వ పాఠశాలలు, 7ప్రైవేట్ స్కూళ్లోని 6208 మంది పిల్లలకు ఈ మాత్రను ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమ విజయవంతానికి మండల అధికారులు, పాఠశాలల యాజమాన్యాలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.



## జల్లేపల్లి గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ తొలగింపు

**- గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా**

ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం : మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామపంచాయతీలో సుమారు 15సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్న నలుగురు మల్టీ పర్పస్ వర్కర్స్‌ను స్థానిక గ్రామ పంచాయతీ అధికారులు తొలగిస్తున్నట్లు చెప్పారని తొలగించిన వర్కర్లు గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట గురువారం నిరసన వ్యక్తం చేశారు. జల్లేపల్లి గ్రామంలో ఉమ్మడి రాష్ట్రంలో గత ప్రభుత్వంలో నియమించబడిన జల్లేపల్లి గ్రామానికి చెందిన భాషబోయిన వెంకటేశ్వరరావు, సంకరబోయిన యల్లయ్య, దడిదల లక్ష్మి నారాయణ, కట్టుకూరి మైసయ్యలను తొలగిస్తున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ తెలిపారని వారు అన్నారు. ఇటీవల అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మండల పర్యటనకు వచ్చినప్పుడు జల్లేపల్లి గ్రామపంచాయతీలో పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు సరిగా పనిచేయటం లేదని కావాలని ఆరోపణలు చేస్తూ చెప్పగా ఎంపిడిఓ సిలార్ సాహెబ్‌ను మంత్రి పొంగులేటి మందలించినట్లు తెలిసింది. ఇటీవల గ్రామపంచాయతీ గ్రామసభ ఏర్పాటు చేసి నలుగురు మల్టీపర్పస్ వర్కర్స్ తొలగిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రమేష్ విన్నవించాడని ఆరోపించారు. గత 15 సంవత్సరాలుగా గ్రామపంచాయతీని నమ్ముకుని పనిచేశామని, తీరా నిర్ధాక్షిణ్యంగా తొలగించడం సరైంది కాదని, మాకుటుంబాలు నడివీధిన పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు పునరాలోచన చేసి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వారు కోరారు.



## ముర్రుపాలు పిల్లలకు పట్టించాలి : తెల్లం

ప్రజాపక్షం/భద్రాచలం : ఆదివాసీ గ్రామాల్లో గర్భిణీలకు తల్లిపాల ప్రాధాన్యత తెలియజేసి పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించేలా అవగాహన కల్పించాలని ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావు అన్నారు. గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశానికి సబ్ కలెక్టర్ మ్రినాలీ శ్రేష్ట, ఐటిడిఏ పిఓ రాహుల్‌తో కలిసి పాల్గొన్నారు. 1 నుండి 7వ తేది వరకు తల్లిపాల వారోత్సవాలు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రతి మండలంలో జరిగాయని, తల్లిపాల విశిష్టతను వివరించారని చెప్పారు. తల్లిపాల యొక్క గొప్పతనాన్ని చాటిచెప్పాలన్నారు. ముర్రుపాలు బిడ్డకు అమృతంతో సమానం అని, పుట్టిన పిల్లలకు ఆరు నెలలు వచ్చేంత వరకు తల్లిపాలు మాత్రమే పట్టాలని, పాలివ్వడం వల్ల తల్లులకు రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం కూడా తగ్గుతుందన్నారు. ఈ సందర్భంగా 15 మంది గర్భిణీలకు బాలాంమృతం అందించి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళలకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణలత లెనిన, జ్యోతి, అనసూయ, చంద్రకళతో పాటు వివిధ గ్రామాలనుండి వచ్చిన గర్భిణీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఆగస్టు 15 నాటికి దరఖాస్తులు పరిష్కరించాలి

**-సాదాబైనామా దరఖాస్తులకు నోటీసులు జారీ చేయాలి**
**-10 శాతం ర్యాండంగా పరిశీలన**
**-సమీక్షలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి గురువారం రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, సంబంధిత రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులు, ఎన్ని దరఖాస్తులు పరిశీలన జరిగింది, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి 75 వేల దరఖాస్తులు వచ్చాయని వాటిలో సాదాబైనామా కు సంబంధించి ఉన్న 49వేల దరఖాస్తులకు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. సాదాబైనామా మినహాయించి పెండింగ్ ఉన్న దరఖాస్తులను మండలాల వారీగా ప్రస్తుత స్థితిగతులపై నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి దరఖాస్తుకు సంబంధించి నోటీసుల జారీ పూర్తి చేయాలని తెలిపారు. రోజు మండల స్థాయిలో కొన్ని దరఖాస్తుల పరిష్కారం పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సు దరఖాస్తులు పరిష్కారం చేయడంలో మంచి పురోగతి సాధించాలన్నారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను తిరస్కరించే నేపథ్యంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలన్నారు. ఎక్కడ తప్పులు జరగడానికి వీలు లేదన్నారు. ప్రతి మండలంలో 10 శాతం దరఖాస్తులను జిల్లా స్థాయిలో ర్యాండంగా చెక్ చేయడం జరుగుతుందన్నారు. భూ భారతి చట్టం నిబంధనలను పాటించని పక్షంలో చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ భారతి దరఖాస్తులు పరిష్కారం అయ్యేంత వరకు రెవెన్యూ సిబ్బంది సెలవులు తీసుకోరాదన్నారు. ప్రతి రోజు దరఖాస్తుల పరిష్కారంలో పురోగతి ఉండాలని ఆ వివరాలు రోజు నోట్ఫై చేసిన నమూనాలో రిపోర్టు చేయాలన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు ప్రతి రోజు తహసీల్దార్లతో సమీక్షిస్తుండాలన్నారు. సాదాబైనామా దరఖాస్తుల్లో ముందు నోటీసులు జారీ చేసి అనంతరం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులు పక్కన పెట్టుకోవాలన్నారు. హైకోర్టు నుంచి ఉత్తర్వులు వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆదేశాల మేరకు దరఖాస్తుల పరిష్కారానికి ఆస్కారం ఉంటుందన్నారు. అంతకు ముందు డబుల్‌బెడ్‌రూం ఇండ్లపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తహసీల్దార్లతో సమీక్షించారు. స్థానిక ఎంఎల్ఏ, మంత్రులు, ఉప ముఖ్యమంత్రుల సమయం తీసుకుని పూర్తయిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. లబ్దిదారులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లను ర్యాండమైజేషన్ పద్దతిలో కేటాయింపు చేయాలన్నారు. ఏన్కూరులో 40 ఇండ్లను లబ్దిదారులు ఆక్రమించారని దీనిపై నివేదిక అందించాలన్నారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు భవనాలకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణంలోని పాత కోర్టు ప్రాంగణంలో రూ.24కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న కోర్టు భవనాల నిర్మాణ పనులకు గురువారం రాష్ట్ర న్యాయ మూర్తుల సంఘం అధ్యక్షులు, ఖమ్మం జిల్లా జడ్జి జి.రాజగోపాల్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కోర్టు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ప్రశాంతి,, జడ్జి వేముల దీప్తి, టౌన్ సిఐ రమేష్, ,బార్ అసోసియేషన్ అధ్యక్షులు బోజెడ్ల పుల్లారావు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వరిసాగుపై అవగాహన



**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** మండల కేంద్రం మధిరలోని బాజినేని నాగరాజుకు చెందిన 5ఎకరాల్లో వ్యవసాయ క్షేత్రంలో వరిసాగుపై మధిర క్లస్టర్ ఎఇఓ టి.జిష్ణు క్షేత్రస్థాయి ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఇఓ మాట్లాడుతూ వరి విత్తనాలు నేరుగా దమ్ములో వెదజల్లే పద్ధతిలో సాగు చేయటం వలన కూలీ ఖర్చు, నారు ఖర్చు, సమయాన్ని అధిగమించవచ్చునని తెలిపారు. ఈ పద్ధతిలో కేవలం 12 నుండి 15 కేజిల విత్తనం సరిపోతుందని, నారు మడి ఖర్చు తగ్గుతుందని, నీటి వినియోగాన్ని 30నుండి 35శాతం వరకు తగ్గించవచ్చునని, 10 నుండి 15రోజుల ముందుగా కోతకు వస్తుందని, ఎకరానికి సుమారు రూ.6వేలు నుండి రూ.8వేలు ఆదా అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన లింగాల



**ప్రజాపక్షం/మధిర :** మధిర మండలంలో మాజీ జెడ్పి చైర్మన్, మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు గురువారం విస్తృతంగా పర్యటించి పలు శుభకార్యాలకు హాజరై పలు కుటుంబాలను పరామర్శించారు. ముందుగా ఆత్కూరు గ్రామంలో పెక్కిలి పుల్లయ్య కుమార్తె ప్రధాన కార్యక్రమానికి హాజరై నూతన వధువుని ఆశీర్వదించారు. అనంతరం నాగరప్పాడు గ్రామంలో తోక సుబ్బయ్య సతీమణి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మర్లపాడు గ్రామంలో కటికల ఇంద్రావతి ఇటీవల మరణించగా వారి దశదినకర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, అప్పారావు, నాగబాబు, కోటేశ్వరరావు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొసైటీల అభివృద్ధిపై కార్యదర్శులకు శిక్షణ

**-వివిపాలెం సొసైటీని సందర్శించిన బృందం**





**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఏసిఎస్) బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సొసైటీ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల ఐదు నుంచి ఎనిమిది వరకు టెస్కాబ్ ఆధ్వర్యంలో కో ఆపరేటివ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఫ్యాకల్టీ సంపత్‌కుమార్, విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఖమ్మం డిసిసిబి కార్యాలయంలో 35 మంది సొసైటీ కార్యదర్శులకు శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిక్షణలో భాగంగా గురువారం వి.వెంకటాయపాలెం సొసైటీని క్షేత్రస్థాయిలో ఫ్యాకల్టీ బృందం, శిక్షణ తీసుకుంటున్న సొసైటీ కార్యదర్శులు సందర్శించారు. వివిపాలెం సొసైటీలో నిర్వహిస్తున్న కార్యకలాపాల గురించి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఫ్యాకల్టీ బృందం మాట్లాడుతూ సహకార సంఘంలో వివిధ రకాల కార్యకలాపాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా ఎరువులు, విత్తనాల విక్రయంతో పాటు గోల్డ్ రుణాలు, డిపాజిట్లు, సేవింగ్ అకౌంట్స్ నిర్వహణ, రైతులకు రుణాలు అందించడం, వాటర్ ప్లాంట్, గోడౌన్ నిర్వహణ, స్థానిక ప్రజలకు కామన్ సర్వీస్ సెంటర్ సేవలు అందించేలా ఏర్పాటు చేయడం వంటి తదితర కార్యక్రమాలు నిర్వహిస్తూ సంఘం బలోపేతానికి చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. వివి పాలెం సొసైటీ తరహాలోనే మిగిలిన అన్ని సొసైటీలు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టి సంఘం బలోపేతానికి కృషి చేయాలన్నారు. సంఘాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. అనంతరం ఫ్యాకల్టీ బృందాన్ని సొసైటీ వైస్ చైర్మన్ రావెళ్ల శ్రీనివాస్, కార్యదర్శి ఐతగాని తిరుపతిరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

# నానో యూరియాతో అధిక ప్రయోజనం



**ప్రజాపక్షం/చింతకాని :** నానో యూరియా వాడకం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని వ్యవసాయ శాఖ ఏడిఏ స్వర్ణ విజయచంద్ర రైతులకు సూచించారు.మండల పరిధిలోని చిన్నమండవ గ్రామంలో నానో యూరియాను డ్రోన్‌తో పిచికారీ చేసే విధానంను రైతులకు చూపించారు. సాంప్రదాయ యూరియాతో పోలీస్తే నానో యూరియా పిచికారి చేయడం వల్ల 80నుంచి 85 శాతం వరకు నత్రజని అందిస్తూ పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తుందన్నారు. నానో యూరియా, నానో డిఏపీ వాడకం వల్ల కలుగు ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ సోములపల్లి మానస, ఏఈవో కల్యాణి, రైతులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు బిఆర్ఎస్ పరామర్శ

**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలంలోని నూతనకల్ గ్రామానికి చెందిన ఆడపా కృష్ణయ్య, కళ్యాణపు శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందారు. వారి దశదిన కర్మ గురువారం గ్రామంలో నిర్వహించారు. తల్లాడ మాజీ ఎంపిపి దొడ్డ శ్రీనివాసరావు, బిఆర్ఎస్ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి హాజరై వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు త ప్రగాడ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మువ్వా మురళీ, కేతినేని చలపతి, మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, నాయుడు శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, జివిఆర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కోతల బెడద నుండి కాపాడాలని వినతి



**ప్రజాపక్షం/ మధిర :** మధిర మున్సిపాల్టీలో ప్రజలు కోతల బెడదతో అనేక అవస్థలు పడుతున్నారని, కోతల నివారణకు మున్సిపాల్టీ అధికారులు చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపాల్టీ కమీషనర్, మేనేజర్‌కు వినతిపత్రాన్ని అందచేశారు. ఈసందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మధిర పట్టణం, విలీన గ్రామాల్లో గుంపులు గుంపులుగా కోతులు స్వైరవిహారం చేస్తూ ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. ఇళ్లల్లో తిరుగుతూ వస్తువులను పాడు చేస్తూ మహిళలు, చిన్న పిల్లలపై, వృద్ధులపై ఆహారం కోసం దాడులకు దిగుతున్నాయని అన్నారు. తినడానికి తిండి దొరకక కోతులు ఆకలి బాధతో ఒక్కసారిగా గుంపులుగా ఇళ్లల్లోకి చేరి ప్రజలపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, కొన్ని సందర్భాల్లో వాటిని చూసి ప్రజలు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా మున్సిపాల్టీ అధికారులు స్పందించి కోతులను పట్టే వారిని పిలిపించి మున్సిపాల్టీలో లేకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి టౌన్ అధ్యక్షులు శివరాజ్‌సుమంత్, జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, జిల్లా నాయకులు పాపట్ల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణ, సాయిరాం, గౌసుద్దీన్, బోడ్డు మాధవ్, కాజామియా తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠినచర్యలు



**ప్రజాపక్షం/చింతకాని :** డీలర్లు ఎరువులను కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని మధిర ఏడిఏ విజయచంద్ర డీలర్లను హెచ్చరించారు. మంగళవారం చింతకాని మండలం లచ్చగూడెం, నాగిలిగొండ, పాతర్లపాడు, నాగులవంచ గ్రామాల్లోని ఫెర్టిలైజర్ షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ రిజిష్టర్, ఫార్మర్ సేల్ రిజిష్టర్, బిల్ బుక్స్, ఇన్వాస్ కాపీలను పరిశీలించారు. ప్రతి రోజు రిజిష్టర్‌లను అప్డేట్ చేయాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను అమ్మాలన్నారు. ఎరువులను కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం నాగులవంచ సహకార సంఘంలో యూరియా అమ్మకాలను పరిశీలించారు. యూరియా స్టాక్ , అమ్మకాల వివరాలు సంఘం సిఈవో శ్రీనివాసరావు ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఎస్ మానస తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఇంటర్, టెన్త్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఓపెన్ స్కూల్ ద్వారా టెన్త్, ఇంటర్ చదివే యువతి, యువకులు దరఖాస్తు చేసుకోవచ్చని గీతాంజలి స్కూల్ ప్రిన్సిపాల్ చీకటి శ్రీనివాసరావు తెలిపారు. ఓపెన్ టెన్త్ లో చేరే వారు టీసి, ఆధార్ జిరాక్స్, రెండు ఫోటోలు, ఇంటర్ లో చేరేవారు టెన్త్ మెమో, ఆధార్ జిరాక్స్, రెండు ఫోటోలతో ఆన్ లైన్ చేసుకునే అవకాశం ఉందన్నారు.. పూర్తి వివరాల కోసం 9440020237ను సంప్రదించమన్నారు.

## మహాసభలను జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఈ నెల 25, 26న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగే అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయమని జిల్లా కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు కోరారు. గురువారం సత్తుపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం పరిచే విధంగా సాగే విధానాలపై మహాసభల్లో తీర్మానాలు సాగుతాయన్నారు. పెద్ద సంఖ్యలో వ్యవసాయ కూలీలు, రైతులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిరెడ్డి, బీరెల్లి లాజర్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జిలతో నిరసన



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సింగరేణి ఉద్యోగులు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలపై ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం జే.వి.ఆర్ , కిష్టారం ఓసి, జే.వి.ఆర్ సి.హెచ్.పిలలో సత్తుపల్లి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్, ఐఎన్టియూసి ఫిట్ కార్యదర్శిలు రామారావుల ఆధ్వర్యంలో ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు.అనంతరం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని యాజమాన్యానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వక్, విశ్వేశ్వరరావు, కోటి, సురేష్, ఐ.వి రెడ్డి, చంద్రమౌళి, రత్నాకర్, రఫీ, కిషన్ రావు, రషీద్, బాలు, పొట్టి కిరణ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** అప్పుడే పుట్టిన బిడ్డ నుండి పాలు మరిచే బిడ్డ వరకు తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని, బిడ్డ ఆరోగ్యమైన జీవితానికి తల్లిపాలు సంజీవినిలా పనిచేస్తుందని చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ కవిత అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రం తిరుమలాయపాలెం మొదటి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అన్నప్రసాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ కవిత మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి పాలు మరిచే బిడ్డ వరకు తల్లి పాలు అందించడం ద్వారా బిడ్డ ఆరోగ్యంతో పాటు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుందని తెలిపారు. కొందరు తల్లులు బిడ్డకు తల్లిపాలు ఇవ్వకుండా డబ్బా పాలు తాగిస్తారని అది చాలా ప్రమాదకరమని, బిడ్డ అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. దీనిపై అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు తల్లులకు అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సావిత్రి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి , టీచర్లు వాణి, సుభాషిణి, లక్ష్మి , వీరబాబు, ఎఎన్ఎం నాగలక్ష్మి , అంగన్వాడీ టీచర్ గీత, స్వరూప, రాధ, ఆశావర్కర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



**ప్రజాపక్షం/మణుగూరు:** 11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గురువారం మణుగూరు పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు తెలంగాణ ప్రాంత రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దుస్సా సమ్మయ్య ఆధ్వర్యంలో మణుగూరులోని పద్మశాలి భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దుస్సా సమ్మయ్య మాట్లాడుతూ మన పద్మశాలీలు ఐక్యంగా ఉండాలి అన్నారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి చేనేతను, చేనేత రంగాన్ని ప్రోత్సహించాలని అన్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 7ని జాతీయ చేనేత దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. చేనేత కార్మికుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి, చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికి జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటాం అన్నారు. దినోత్సవాన్ని తొలిసారిగా 2015 ఆగస్టు 7న ప్రధాని నరేంద్ర మోదీ చెన్నైలో ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కోటా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మహేశ్వ రపు రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి నరసింహారావు, కొరివి బసవయ్య, కూచన మల్లేష్, గోదారి రాజేశ్వరరావు, కోటా రాంబాబు, సిరిపురం కోటేశ్వరరావు, గంగిశెట్టి శ్రీనివాస్, చీకటి తిరుపతయ్య, ఎలగందల సురేష్, కోట వెంకటేశ్వరరావు, దాసరి అనిల్ కుమార్, కుచన రవి, తదితర కులబాంధవులు పాల్గొన్నారు.

## చేనేత రంగం బలోపేతానికి ప్రభుత్వం కృషి

**-అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**






**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన వేడుకల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చేనేత కార్మికులు ఉన్న ప్రాంతంలో తాను చిన్నతనంలో ఉన్నట్లు ఆయన తెలిపారు. మగ్గం వేయాలంటే చాలా ఓపిక ఉండాలన్నారు. రాష్ట్రంలో గద్వాల్, నారాయణపేట్, సిరిసిల్ల వంటి ప్రాంతాల్లో మంచి నైపుణ్యత కలిగిన చేనేత కార్మికులు ఉన్నారన్నారు. సిరిసిల్ల ప్రాంతంలో అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీర తయారు చేసే నాణ్యత గల చేనేత కార్మికులు కూడా ఉన్నారన్నారు. మన ముందు తరాలకు కూడా చేనేత వృత్తిపట్ల ఆకర్షితులయ్యేలా చూడాలని,మారుతున్న కాలాన్ని బట్టి సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నారు. చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. చేనేత కార్మికులకు సహాయం చేసేందుకు నేతన్న పొదుపు పథకం, నేతన్న భద్రత పథకం, నేతన్న భరోసా పథకం, నేతన్న రుణమాఫీ పథకం వంటి వివిధ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. చేనేత చీరలకు మంచి డిమాండ్ ఉంటుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం చేనేత కార్మికులకు, నేతన్నలకు, చేనేత దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను అదనపు కలెక్టర్ శాలువలతో సత్కరించి మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖల సహాయ సంచాలకులు ఎం. విజయలక్ష్మి , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహా కిసాన్ పంచాయత్‌లో పాల్గొన్న నల్లమల



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పంజాబ్ రాష్ట్రం లూథియానా నగరంలో సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్) ఆధ్వర్యంలో జరిగిన మహా కిసాన్ పంచాయత్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుంచి సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లమల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంజాబ్‌కు చెందిన జగ్జీత్ సింగ్ దల్లేవాల్, హర్యానా నుంచి అభిమన్యు, రాజస్తాన్ నుంచి మహావీర్ సవాహన్, ఉత్తరప్రదేశ్ నుంచి రాజబీర్, ఢిల్లీ నుంచి అనిల్‌కుమార్, తమిళ నాడు నుంచి వీరపాండ్యన్, కేరళ నుంచి బీజు, తెలంగాణ నుంచి నల్లమల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. మహా కిసాన్ పంచాయత్ లో ప్రధానంగా మూడు అంశాలపై చర్చించారు. భూ సేకరణ చట్టం, ప్రపంచ వాణిజ్య ఒప్పందం, స్వామి నాథన్ కమిషన్ ఆమోదం, మద్దతు ధరలకు చట్టబద్ధత వంటి అంశాలపై చర్చించారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహించే ఈ రైతాంగ పోరాటానికి కాంగ్రెస్ పార్టీతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీల మద్దతు కోరారు.

## ప్రజాపోరాట యోధుడికి కన్నీటి వీడ్కోలు

**కన్నీటి పర్యంతమైన రామానుజారం గ్రామం**



**ప్రజాపక్షం/కరకగూడెం:** సిపిఐ నేత అయోధ్య అకాల మరణం ప్రజా ఉద్యమాలకు, పార్టీకి తీరని లోటు ఆయన లేని లోటు తీర్చలేనిది, ఆయన ఆశయాలకు పునరంకితమవుదాం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మణుగూరు ప్రాంత పేద ప్రజలకు, శ్రామిక, కర్షకవర్గాలకు అయోధ్యనే బలం, బలగం అన్నారు. బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సీపీఐ నేత బి.అయోధ్య అంతిమయాత్ర గురువారం మధ్యాహ్నం శోకతత్వ హృదయాలతో సాగింది. శోకతత్వ హృదయాలతో సీపీఐ నేత అయోధ్యకు అంతిమ వీడ్కోలు పలికారు. జిల్లా, రాష్ట్రం నలుమూలల నుండి సీపీఐ శ్రేణులు, అభిమానులు తరలివచ్చి ఘన నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్, జిల్లా కార్యదర్శి, షేక్ సాబీర్ పాషా, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, మండల పట్టణాల కార్యదర్శులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, సీపీఎం, కాంగ్రెస్, టీడీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

## అయోధ్య మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సిపిఐ సీనియర్ నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు బొల్లోజు అయోధ్య మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి, ఉద్యమానికి తీరని లోటని, ఆయన చూపిన మార్గంలో నడవడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళులని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు. బొల్లోజు అయోధ్య మరణానికి సంతాపం తెలియజేస్తూ గురువారం సత్తుపల్లిలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ బూర్గంపాడు పాత నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న పినపాక నియోజకవర్గంలో భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో అయోధ్య పాత్ర ఎంతో ఉందని, క్రమశిక్షణ గల కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా, గ్రామ శాఖ కార్యదర్శి నుంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎదిగి, ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమానికి బీజీఎల్ వేసిన మహానుబావుడు కామ్రేడ్ అయోధ్యని, అదే విధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా ఉమ్మడి ఖమ్మం జిల్లా మొత్తానికి తన సేవలను పార్టీ ఉద్యమానికి పార్టీ పోరాటాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలబడి పోరాడారని కొనియాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆయన మరణంతో కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు ఏర్పడిందని ఆయన ఆశయాన్ని మిగిలిన నాయకులు ముందుకు తీసుకుపోవడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళులన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సత్తుపల్లి టౌన్ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య, సిపిఐ మండల కమిటీ సభ్యులు తాటి వీరభద్రం, మహిళా సమైఖ్య సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ ఎస్కే రంజాన్ బి, రాజశేఖర్, పద్మ, లక్ష్మి , వెంకటేశ్వరరావు, ప్రసాద్, ఆశ, బాజ్జీ, చారీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాదంపై పెల్లుబికిన నిరసన

**-ఖమ్మంలో పాలస్తీనా సంఘీభావ ర్యాలీకి కదిలొచ్చిన జనం**
**-కిటకిటలాడిన వైరా రోడ్డు.. జెడ్పి సెంటర్**





**ప్రజాపక్షం/ ఖమ్మం :** సామ్రాజ్యవాదాన్ని ఖమ్మం ప్రజలు గొంతెత్తి నిరసించారు. మానవత్వం మరిచి మహిళలు, వృద్దులు, పసిపిల్లలపై చేస్తున్న దాడులను ముక్త కంఠంతో ఖండించారు. సామ్రాజ్యవాదులారా ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. గురువారం ఖమ్మంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థులు, మేధావులు, పాలస్తీనా సంఘీభావ కమిటీ నేతృత్వంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. సామ్రాజ్యవాదాన్ని కాంక్షిస్తూ ఇజ్రాయిల్ పాలస్తీనాపై అమానవీయ దాడులు చేస్తున్న తీరును నిరసిస్తూ వేలాది మంది పాలస్తీనా సంఘీభావ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీతో వైరా రోడ్డు కిటకిటలాడగా ర్యాలీ ముగింపు జరిగిన ఖమ్మం జెడ్పి సెంటర్ జన సంద్రమైంది. స్థానిక పెవిలియన్ మైదానం నుంచి పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా జరిగిన ర్యాలీ స్థానిక పెవిలియన్ మైదానం నుంచి ప్రారంభమైంది. మయూరిసెంటర్, పాత బస్టాండ్ మీదుగా జెడ్పి సెంటర్ వరకు సాగింది. సేవ్ గాజా సేవ్ పాలస్తీనా అంటూ ప్లేకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వివి ధ రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి, మేధావి సంఘాల నేత లు మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల మూలంగా పాలస్తీనా ప్రజలు నీరు, ఆహారం, మందులు, నిత్యావసర వస్తువులు అందక ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే గాజాలో 20 లక్షల మంది ప్రజలు దుర్భర దారిద్ర్యాన్ని గడుపుతుండగా వేలాది మంది ప్రజలు మరణించారని అక్కడి ప్రజలకు ఆహారాన్ని అందించకుండా ఇజ్రాయిల్ దాడులు చేస్తుందని ఆరోపించారు. ఒక పక్క దాడులు మరో పక్క ఆకలి కేకలతో ప్రజలు అల్లాడిపోతున్నారని సామ్రాజ్యవాద కాంక్షతోనే ఇటువంటి అమానవీయ ఘటన చోటు చేసుకుంటుందని వారు తెలిపారు. గాజాకు స్వేచ్ఛ ఇచ్చినట్లు ఇచ్చి భూ గగన తలంపై ఆంక్షలు విధించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అజీజ్ పాషా, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు, న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మధు, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, కాంగ్రెస్ నాయకులు శేఖర్ గౌడ్, మైనా ర్టీ నాయకులు మహ్మద్ హుస్సేన్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొ॥ గడ్డం లక్ష్మణ్, పాలస్తీనా సంఘీభావ కమిటీ నాయకులు రవిమారుత్, భాస్కర్, మువ్వా శ్రీనివాస్, ఐవి రమణారావు, దేవిరెడ్డి విజయ్, బండారు రమేష్, మనోహర్ రాజు, ఎంఎఫ్ గోపీనాథ్, రవీంద్రనాథ్, కిషన్ నాయక్, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పరిశ పుల్లయ్య, ప్రసేన్, న్యాయవాదులు తిరుమలరావు, ఓరుగంటి శేషగిరిరావు, సుగుణారావు, పోటు కళావతి, జర్నలిస్టు సంఘాల నాయకులు కె. రాంనారాయణ, ఏనుగు వెంకటేశ్వరరావు, పాపారావు, వెంకటరావు, సైదులు, మహేందర్, శ్రీనివాస్, పురుషోత్తం, ఆకుతోట ఆదినారాయణ, శ్రీనివాసరెడ్డి, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.


## ఆశ్రమ పాఠశాలలో అంతా ఆయన ఇష్టమే..!

**-ఎంఎల్ఐసి నుంచే పక్కదారి పడుతున్న బియ్యం..?**
**స్టాక్ రిజిష్టర్, హాజరుపైనా అనుమానాలు**
**-ప్రతి నెల ఉపాధ్యాయ సిబ్బందితో విందు పార్టీలు**




**ప్రజాపక్షం/అశ్వాపురం:** మండలంలోని గొందిగూడెం ఆశ్రమ పాఠశాలలో అంతా ఆయన ఇష్టం ప్రకారమే జరుగుతోంది. పాఠశాల సిబ్బంది కూడా ఆయనకే సహకారం అందించడం జరుగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆయన కాదంటే కాదు అవునంటే అవును అనే విధంగా అక్కడ పరిస్థితి. ఎందుకంటే పాఠశాల సిబ్బందికి జీతాలు, సెలవులు, అడిగితే పర్మిషన్లు, వారి సర్వీస్ రిజిష్టర్‌లో సంతకాలు పెట్టేది ఇచ్చేది ఆయనే కదా.... వివరాల్లోకి వెళ్లితే గొందిగూడెం ఆశ్రమ పాఠశాలలో సుమారు 360 మంది విద్యార్థులు, 25 మంది బయట విద్యార్థులు చదువుతున్నారు. 14మంది ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు , ఇద్దరు డిప్యూటేషన్‌పై విధులను నిర్వహిస్తున్నారు. ఈ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు తినే బియ్యం మండలంలోని ఎంఎల్ఐసి పాయింట్ నుండి ఆశ్రమ హాస్టల్‌కు ప్రతి నెల రవాణా చేస్తారు. అక్కడి నుండి వచ్చే బియ్యం నాసిరకమైనవనే ఆరోపణలు ఉన్నాయి. కానీ అక్కడ హాస్టల్‌లో వండే ఆహారంలో పురుగులు, మెత్తగా ఉడకటం, నీళ్లచారు. కూరలు కూడా చారుగా ఒకొక్క రోజు ఒకలాగా వండి వార్చడం జరుగుతుంది. ఇక్కడి హాస్టల్ వార్డెన్, ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ లోపంతో అక్కడ వండివార్చే సిబ్బంది ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతోంది. ప్రతి వారంలో వండే చికెన్ ఇక్కడ ఉన్నా సిబ్బంది తిన్న తరువాత, అక్కడ ఉన్నా ఉపాధ్యాయ నివాస సముదాయలకు వెళ్లిన తరువాత మిగిలిన విద్యార్థులకు భోజనంగా పెట్టడం విశేషం. విద్యార్థుల హాజరు శాతంలో కూడా భారీగా అవకతవకలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రతి రోజు పాఠశాలలో ఉండే ఆశ్రమ విద్యార్థుల హాజరు సంఖ్య, హాస్టల్, తరగతి రిజిష్టర్, ఆన్లైన్‌లో హాజరు పట్టిక లోనే విద్యార్థుల సంఖ్య ఒక రోజు ఒకలాగా విద్యార్థుల నమోదు ఎలా చేస్తున్నారో మాత్రం అర్థం కానీ ప్రశ్నగా మారుతోంది. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉన్న సరుకులు, కూరగాయాలు, నాణ్యమైనవా లేదా అనేది వాటిపై పర్యవేక్షణ అనేది లేదు. టెండర్ల ద్వారా వచ్చే ఆహార రవాణాలో, కాస్మోటిక్స్‌లో కాంట్రాక్టర్‌తో మిలాకత్ అయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటన్నిటిని పరిశీలించాల్సిన పర్యవేక్షకుడి స్థానంలో ఉన్న ప్రధానోపాధ్యాయుడు వీటన్నటికీ వత్తాసు పలుకుతూ వచ్చిన బిల్లులో చేతివాటం చేపిస్తున్నట్లుగా అనుమానాలు గుప్పుమంటున్నాయి. ఇక్కడ వారు అడగరు వీరు వినరు అన్న చందంగా సిబ్బంది ప్రధానోపాధ్యాయుల పరిస్థితి ఉందనే మాట వినిపిస్తుంది. ఎందుకంటే ఉపాధ్యాయుల సెలవులు వారి యొక్క జీతాల, ఏరియల్స్ చెల్లింపులు వారి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాల పరిధిలో మాత్రమే ఉండాలని నిబంధన కూడా వారు పాఠశాలకు రాకపోకలు చేస్తూ ప్రభుత్వం నుండి వచ్చే ఇంటి అద్దె అలవెన్స్, అదనపు అద్దె భత్యం లాంటి బిల్లులు మంజూరు చేయడం , పదోన్నతులు లాంటివి సర్వీస్ రిజిష్టర్‌లో నమోదు చేయాలన్న ప్రతి నెల జీతాల చెల్లింపులకు నిర్భదంగా ఉపాధ్యాయుల దగ్గర నుండి చేతి వాటం చూపిస్తున్నట్లుగా, వారి అనుబంధ బిల్లులో కమిషన్ ప్రాతిపదికన మాత్రమే బిల్లులు మంజూరు చేస్తున్నట్లు, కమీషన్ ఇచ్చుకోలేని వారి బిల్లులు పక్కకు పెడుతున్నట్లుగా ఉపాధ్యాయులు వారికి వారే బయట పడుతున్నారు. ఇక్కడి హాజరు నమోదు ఎక్కువ చేస్తూ ప్రధానోపాధ్యాయులకు సహకరిస్తున్నందుకు ఆయన ఉపాధ్యాయ సిబ్బందికి ప్రతి నెల విందు మందు పార్టీలతో సంతృప్తి చేయడం జరుగుతుందనే ప్రచారం ఉంది. గతేడాది ఇక్కడ ఉపాధ్యాయులకు ఐటిలు సమర్పించే సమయంలో వాటిలో అవకతవకలు జరగడం వల్ల పలువురు ఉపాధ్యాయులకు నోటీసులు అందటంతో సమతమతవుతూ, వారు అడటలేక వీరికి చెప్పలేక ఇబ్బందులు పడుతున్నట్లుగా సమాచారం. ఏది ఏమైనా ఇక్కడ మొత్తం ఆయన చెప్పినట్లుగానే ప్రతి ఒక్కరు విద్యార్థులైన, ఉపాధ్యాయ సిబ్బందైనా నడుచుకోవాలని లేదంటే ఇబ్బందులు ఎదుర్కొనక తప్పదు. అధికారుల పర్యవేక్షణ లోపంతో అటు విద్యార్థులు ఇటు ఉపాధ్యాయులు నష్టపోతున్న తీరు శోచనీయం. ఇంత తోనే ప్రజాపక్షం మొదటి కథనంతోనే డిప్యూటేషన్ అధికారులకు ముడుపులు ముట్టజెప్పి వేరే హాస్టల్‌కు బదిలీ అయినట్లు సమాచారం. బదిలీ అయినా కూడా వార్డెన్, ప్రధానోపాధ్యాయులపై విజిలెన్స్ ఎంక్వైయిరీ వేస్తూ నిగ్గు తేలే నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం. ప్రస్తుతం ఈయనపై అధికారులు ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో అని పలు ఉపాధ్యాయ సంఘాలు, గ్రామ ప్రజలు, విద్యార్థులు ఎదురుచూస్తున్నారు.

## డబ్బా పాలు వద్దు.. తల్లిపాలే ముద్దు



**ప్రజాపక్షం/పినపాక:** ప్రభుత్వం పేద మహిళల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటుందని తల్లులు బిడ్డ పుట్టిన వెంటనే అపోహాలను వీడి తల్లిపాలు త్రాగించాలని అంగన్వాడీ సూపర్వైజర్ సత్యవతి కోరారు. గురువారం పినపాక సెక్టార్ పరిధి లోని తోగూడెం, గోవిందాపురం, గోపాలరావు పేట 1 ,2 అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తల్లిపాల వలన బిడ్డ ఆయుష్షను పెంచిన వారవుతారని, ముర్రుపాలు బిడ్డ రోగ నిరోధక శక్తిని పెంచుతుందన్నారు. డబ్బా పాలు వద్దు.. తల్లిపాలే ముద్దని తెలియజేశారు. అంగన్వాడీల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోగ్గుడెం పల్లె దవాఖానా మెడికల్ ఆఫీసర్ వర్మ, హెచ్ఇవో హనుమంతు, ఏఎన్ఎం అరుణ, కృష్ణవేణి, అంగన్వాడీ టీచర్ లు అనంతలక్ష్మి , సుజాత, స్వరూప, శారద, పిల్లల తల్లులు పాల్గొన్నారు..

## 11న నులి పురుగుల నివారణ దినోత్సవం



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఈనెల 11న జాతీయ నులి పురుగల నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు, మండల అధికారులు విజయవంతం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఓ సురేందర్ తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన మండల టాస్క్‌ఫోర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాది నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు అన్ని అంగన్వాడీ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో వేయనున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా పాఠశాలకు పంపించి ఈ మాత్రలను వేయించుకోవాలన్నారు. ఏదైనా కారణాలతో ఆరోజు మాత్రలు వేయించుకోని వారు ఈనెల 18వ తేదీన వేయించుకోవాలని సూచించంఆరు. ఈ సమావేశంలో తహశీల్దార్ ఉషాశారద, ఎపిఓ శ్రీలక్ష్మి , ఎంఇఓ మురళీమోహన్, సిడిపిఓ కృష్ణశ్రీ, సిహెచ్ఓ కాంతమ్మ పాల్గొన్నారు.

## బనిగండ్లపాడులో వైద్యశిబిరం



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని బనిగండ్లపాడుబిసికాలనీ నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో గురువారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా జ్వరం, జలుబు, దగ్గు వంటి వివధ లక్షణాలతో బాధపడుతున్న 57మందిని పరీక్షించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యుల్ డాక్టర్ కార్తీక్, సూపర్వైజర్ లతాశ్రీ, హెల్త్ అసిస్టెంట్ అశోక్, ఎఎన్ఎం రత్నమ్మ, ఆశా కార్యకర్తలు ధనలక్ష్మి , రమాదేవి, హైమావతి, సుజాత, రుక్మిణి, విమలకుమారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ




**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని వెంకటాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాజుపాలెం సొసైటీ మాజీ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి వితరణతో గురువారం నోట్ పుస్తకాలను అందించారు. సుమారు రూ.20వేలు విలువ చేసే నోట్ పుస్తకాలను ఆయన చేతుల మీదుగా అందించటం జరిగింది. ఈకార్యక్రమంలో రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్నాటి సుధాకర్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ బూస్సల్లి వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రమేష్, జగన్మోహన్‌రావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవెన్యూ ప్లాంటేషన్ యుద్ధ ప్రాతిపదిక చేపట్టాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** అవెన్యూ ప్లాంటేషన్ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల కేంద్రం మేజర్ పంచాయతీలో అవెన్యూ ప్లాంటేషన్ పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మేజర్ పంచాయతీలో దాదాపు కిలోమీటరు వరకు ఇరువైపులా 500 మొక్కలు నాటే విధంగా కార్యచరణ ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రతీ పంచాయతీలో అవెన్యూ ప్లాంటేషన్ పనులు వెంటనే ప్రారంభించాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే సహించద లేదని హెచ్చరించారు. ప్రతీ పంచాయతీ పచ్చటి తోరణాలు మాధిరిగానే రహదారికి ఇరువైపులా మొక్కలు నాటాలని సూచించారు. నర్సరీలో మొక్కలు సంరక్షణ బాధ్యత గా తీసుకోవాలని అన్నారు. ప్రతీ మొక్క కు లెక్క ఖచ్చితంగా ఉండాలని సూచించారు. జిల్లాలోనే మండలం ను ఆదర్శంగా ఉండేలా మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు. ప్రతీ పంచాయతీ కి ఇచ్చిన లక్ష్యం ను నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలి



**-రోప్‌వేతో ఖమ్మం ఖిల్లాకు పూర్వ వైభవం**
**-పర్యాటక అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్/నేలకొండపల్లి :** ఖమ్మం జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం ఖమ్మం ఖిల్లా, జాఫర్ బావి, నేలకొండపల్లిలోని బౌద్ధ స్థూపాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి చేపట్టాల్సిన పర్యాటక పనుల గురించి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా మంచి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రూ. 29 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఖమ్మం ఖిల్లా రోప్‌వే నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలన్నారు. ఇట్టి నిధులలో రూ. 15 కోట్లు ఖమ్మం నగర పాలక సంస్థ, రూ. 14 కోట్లు టిజియుఐడిసి సమకూర్చుతున్నట్లు తెలిపారు. రోప్‌వే నిర్మాణానికి స్థల సేకరణ పూర్తి చేసినట్లు తెలిపారు. వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. కలకత్తాకు చెందిన కన్వేయర్ అండ్ రోప్‌వే సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మాణ పనులు చేయనున్నట్లు తెలిపారు. జాఫర్‌బావి, ఖిల్లా అభివృద్ధితో ఖమ్మం పర్యాటక ప్రాంతంగా మారుతుందన్నారు. తలపెట్టిన పునరుద్ధరణ పనులు, సుందరీకరణ చేసే ప్రాంతాల్లో పర్యాటలకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని నేలకొండపల్లి బౌద్ధ స్థూపాన్ని మంత్రివర్యుల ఆదేశాల మేరకు అంతర్జాతీయ ప్రమాణాలతో గొప్ప పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ బుద్ధ వనం ప్రాజెక్టు ప్రత్యేకాధికారి మల్లేపల్లి లక్ష్మయ్యతో కలిసి బౌద్ధ స్థూపాన్ని సందర్శించారు. క్షేత్ర స్థాయిలో చేపట్టే పనులను పరిశీలించారు. ఇప్పటి వరకు రూ. 2.5 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. పర్యాటకుల బసకు విడిది కేంద్రం నిర్మాణం చేసినట్లు తెలిపారు. మ్యూజియం, బౌద్ధ మెడిటేషన్ హాల్, బుద్ధుని జీవిత చరిత్ర తెలిపే శిల్పాలు, మంచి ప్రవేశ ద్వారం డిజైన్ చేయాలన్నారు. రెస్టారెంట్, కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్కు, బాల సముద్రం చెరువులో బోటింగ్ ఏర్పాటుకు ప్రణాళికలు చేయాలన్నారు. బౌద్ధ స్థూపానికి బాల సముద్రం చెరువును అనుసంధానం చేసి అభివృద్ధి చేస్తే ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించవచ్చున్నన్నారు. ఎక్కడెక్కడ ఎటువంటి నిర్మాణాలు చేపట్టాలో మ్యాప్ సిద్ధం చేయాలన్నారు. బుద్ధ వనానికి దీటుగా బౌద్ధ స్థూపాన్ని అభివృద్ధి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి సుమన్ చక్రవర్తి, ఖమ్మం అర్బన్, నేలకొండపల్లి తహసీల్దార్లు సైదులు, వెంకటేశ్వర్లు, పర్యాటక శాఖ డిఈ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ అసోసియేట్ చీఫ్ కన్సల్టెంట్ వెంకటేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం

**హార్టికల్చర్ జాయింట్ డైరెక్టర్ మధుసూదన్**



**ప్రజాపక్షం/కల్లూరు:** పామాయిల్ పంట సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రోత్సాహకాలు అందిస్తుందని ఖమ్మం జిల్లా ఉద్యానవన శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.వి మధుసూదన్ స్పష్టం చేశారు. కల్లూరు మండలంలోని చిన్న కోరుకొండి గ్రామ పంచాయతీ పరిధిలోని దారుగా బంజరు లో గురువారం పామాయిల్ పంటల సాగు తో పాటు మిర్చి పంటల నర్సరీలను పరిశీలించారు. దారుగా బంజరులో ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ నర్సరీ, సాయి మణికంఠ, నర్సరీలలో ఉన్న మిర్చి నారు మొక్కలను జాయింట్ డైరెక్టర్ మధుసూదన్ పరిశీలించారు. ఈ నర్సరీలో సాగు చేస్తున్న మిర్చి మొక్కలు మంచి నాణ్యతతో ఉన్నాయని చెప్పారు. నర్సరీలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో సాగు చేస్తున్న పామ్ ఆయిల్ తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ మధుసూదన్ విలేకరులతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 34,000 ఎకరాల్లో పామాయిల్ తోటలు సాగులో ఉన్నాయని, ఈ ఏడాది మరో 14,500 ఎకరాలు పామాయిల్ తోటలు సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పామాయిల్ తోటలు సాగు చేసే రైతులకు ఎకరానికి 50 వేల రూపాయల వరకు ప్రభుత్వం సబ్సిడీ రూపంలో నాలుగు ఏళ్ల పాటు అందిస్తుందన్నారు. మొక్కల కొనుగోలుకు రూ.11600, డ్రిప్ ఇరిగేషన్ కు 22 వేల రూపాయలు, అంతర్ పంట సాగు కోసం మరో 16 వేల ఎనిమిది వందల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ్ము పామాయిల్ సాగులో అంతర్ పంట ద్వారా ఏడాదికి 30 నుండి 40 వేల రూపాయల వరకు రైతుకు ఆదాయం వచ్చే అవకాశం ఉందని జెడి మధుసూదన్ ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పామాయిల్ పంటకు మంచి భవిష్యత్తు, మంచి ధర వస్తుందన్నారు. పామాయిల్ కు జిల్లాలోనే ఫ్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని, అసరా పేటలో నారంవారి గూడెం, వేంసూరు మండలంలో కల్లూరు గూడెం, వైరా మండలంలోని గుబ్బగుర్తిలో పామాయిల్ ఫ్లాంట్లు రైతులు పామాయిల్ గెలలను సమీపంలోని ఫ్లాంట్లకు తరలించే అవకాశం ఉందని, గ్రామాల్లోనే కలెక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని మధు సూధన్ చెప్పారు. ప్రభుత్వం, గోద్రెజ్ కంపెనీ సౌజన్యంతో పామాయిల్ మంచి మార్కెట్, డిమాండ్ ఉంటుందన్నారు. ఈ ఏడాది మిర్చి సాగు గణనీయంగా తగ్గే అవకాశం కనిపిస్తుందన్నారు. మిర్చి పంటకు నల్ల తామర, తెల్ల దోమ సోకడం ద్వారా గణనీయ స్థాయిలో దిగుబడి తగ్గుతుండటంతో రైతులు ఏడాది ఇతర పంటల వైపు మళ్లే అవకాశం ఉందన్నారు. మిర్చి పంటకు ఎకరానికి 20 నుండి 22 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తేనే రైతుకు లాభదాయకమని అదేవిధంగా ఖర్చు కూడా ఎకరానికి లక్షకు పైగా ఉంటుందన్నారు. ఏడాది మిర్చి పంట తొమ్మిది వేల నుండి పదివేల వరకు, విధంగా జెండా పాట గరిష్ఠంగా 13000 రూపాయలు ఉంటుందని దీంతో రైతుకు నష్టం వచ్చిందన్నారు. మిర్చి, పామాయిల్ పంటలు అంతర్జాతీయ మార్కెట్ ను కలిగి ఉంటాయని, ధరలు ఎప్పటికప్పుడు హెచ్చుతగ్గులకు లోను అవుతుంటాయని అన్నారు.

# ఇందిరమ్మ ఇంటికి అడ్డంకిగా విద్యుత్ తీగలు..!

**గతంలో విద్యుదాఘాతంతో కుమారుడిని కోల్పోయిన కుటుంబం**

**ప్రజాపక్షం/ తల్లాడ :** విద్యుత్ వైర్లు ఇంటిపైన వేలాడుతుండటంతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేందుకు కుటుంబసభ్యులు వెనకాడుతున్న ఘటన తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన సంఘసాని శీరీషకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. ఈ నేపథ్యంలో తనకున్న సొంత భూమిలో ఇంటిని నిర్మించుకునేందుకు సిద్ధమయ్యారు. ఇంటి నిర్మాణంలో భాగంగా పిల్లర్లకు సంబంధించిన ఇనుప కడ్డీ సువ్వలు నిలబెట్టి బేస్ మట్టం వరకు పూర్తి చేశారు. దీంతో పిల్లర్లకు సంబంధించిన ఇనుప కడ్డీ సువ్వలు పైన విద్యుత్ వైర్లు ఉండటంతో వాటికి అంటుకునే ప్రమాదం నెలకొంది. ఈ నేపథ్యంలో బాధిత కుటంబ సభ్యులు ఆ ఇంటిని నిర్మించుకునేందుకు వెనకాడుతున్నారు.

**గతంలో విద్యుత్ ఘాతంతో కుమారున్ని కోల్పోయాం...**

గతంలో మా కుమారుడు విద్యుత్ ఘాతంతోనే మృతి చెందాడని సంఘసాని మల్లిక తెలిపారు. వేరే గ్రామంలో విద్యుత్ పనులు చేస్తుండగా ఆకస్మాత్తుగా తన కుమారుడు విద్యుత్ షాక్‌తో మృతి చెందాడని గుర్తు చేశారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు మంజూరైందని, ఆ ఇల్లు నిర్మించుకుందామని పనులు చేస్తుంటే విద్యుత్ వైర్లు అడ్డు వస్తున్నాయని పేర్కొన్నారు. విద్యుత్ వైర్లు ఉండటం వల్ల ఇంటి నిర్మాణ పనులను నిలుపదల చేయాల్సి వస్తుందన్నారు. సొంత డబ్బులు కట్టి విద్యుత్ స్తంభాలను మార్చే పరిస్థితి మాకు లేదని ఆమె వాపోయారు.

**విద్యుత్ అధికారులు దృష్టి సారించాలి...**

విద్యుత్ అధికారులు దృష్టి సారించి విద్యుత్ వైర్లను తమ ఇంటి పై నుండి జరపాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. విద్యుత్ అధికారులకు ఈ విషయాన్ని తెలిపామని పేర్కొన్నారు. విద్యుత్ వైర్లు జరిపే స్తోమత తమ వద్ద లేదని, జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి విద్యుత్ వైర్లను జరపాలని వారు కోరుతున్నారు.

# మున్సిపాలిటీలో సీజనల్ వ్యాధులపై సమీక్ష



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరులోని సీజనల్ వ్యాధులపై అంగన్వాడి, ఆశ, రిసోర్స్ పర్సన్ లతో సిబ్బందితో సమీక్ష సమావేశం గురువారం జరిగింది. ఈ సమీక్షలో మున్సిపాలిటీ కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ మునిసిపాలిటీ పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న ప్రాంతాలలో మురుగునీరు నిల్వ ఉండటం, చెత్తాచెదారం ఉండటం అలాంటి ప్రాంతాలను గుర్తించడం జరిగిందని, ఆ ప్రాంతాలలో నిర్వహించి తక్షణం ఆయిల్ బాల్స్ వేయాలని, నిరుపయోగంగా ఉన్న గృహాలను గుర్తించి వారికి ఆ ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆశ, అంగన్వాడి, ఆరోగ్య కార్యకర్తలు, రిసోర్స్ పర్సన్లు, మున్సిపాలిటీ పరిధిలోని ఆయా ప్రాంతాలలో గృహాలకు వెళ్లి పరిసరాల పరిశుభ్రతను ఇంటి పరిశుభ్రతను, వ్యక్తిగత పరిశుభ్రతను ఈ సీజన్లో జాగ్రత్తగా ఉండాలని బృందాలు వారిగా వెళ్లి ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ నాగేశ్వరరావు, పర్యవేక్షకులు రామారావు, ఏఎన్ఎంలు, ఆశ, అంగన్వాడి రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

# వలస ఆదివాసీ గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు



**ప్రజాపక్షం/పినపాక:** వర్షాకాలం సీజన్ కావడంతో జ్వరాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తున్నామని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గాభవాని తెలియజేశారు. గురువారం పినపాక మండల పరిధిలోని చింతలపాడు వలస ఆదివాసీ గ్రామంలో మొబైల్ డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు, సలహాలు చేస్తూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ రాజా మునేశ్వరి, వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

# తల్లిపాలు వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లిపాలు వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని సిడిపిఓ నిర్మలాజ్యోతి సూచించారు. మండల పరిధిలోని అన్నారుగూడెం సెక్టర్ లెవల్‌లో మల్లవరం గ్రామపంచాయతీ రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాపాలు పట్టించాలని, కాన్పు జరిగిన వెంటనే సాధ్యమైనంత త్వరగా బిడ్డకు పాలు పట్టించాలని తెలిపారు. ఈముర్రుపాలు తాగటం వలన బిడ్డకు వ్యాధినిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, జీవితాంతం అనారోగ్య సమస్యలు రావని తెలిపారు. తల్లిపాలు బిడ్డలకు ఆరునెలలు పాటు ఇవ్వాలని, చిన్న పిల్లలతో పాటు తల్లులకు సరైన సమయంలో టీకాలు తీసుకోవాలని డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సురేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి సిద్ధిక్‌మియా, సూపర్వైజర్ సత్యవతి, తల్లాడ సర్కిల్ సూపర్వైజర్ రోజాకుమారి, అంగన్వాడీ టీచర్, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు,బాలింతలు,గర్భిణీలు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ భూమిని పరిశీలించిన డిఎఫ్ఓ



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** తెలంగాణ డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క ఆదేశాల మేరకు ఎర్రుపాలెం మండలం పరిధిలోని భీమవరం నుండి కాచవరం వరకు అయ్యవారిగూడెం నుండి బుచ్చిరెడ్డిపాలెం వరకు నిర్మించనున్న రోడ్లకు సంబంధించిన ఫారెస్ట్ పరిధిలో ఉన్న భూములను డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ పంచాయతీరాజ్ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ రెండు రోడ్లకు ఫారెస్ట్ పరిధిలో భూమి రోడ్డు నిర్మాణం అనుమతి మంజూరు కోసం పంచాయతీ అధికారులు కలిసి డిఎఫ్ఓ జాయింట్ సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ మహేష్, ఎఫ్‌డిఓ వెంకన్న, ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్‌రెడ్డి, జెఇ నరేష్, మండల కాంగ్రెస్ నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు, ఫారెస్ట్ పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

# ఆదివాసీ దినోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు

**ప్రజాపక్షం/కరకగూడెం:** ఆదివాసీ దినోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు, ఊరూరా కదలండి... ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదివాసి జేఏసీ మండల ప్రధాన కార్యదర్శి అన్నారు. కరకగూడెం మండలం భట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వీరాపురం క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన కొమరం భీం విగ్రహం వద్ద ముమ్మర ఏర్పాట్లు ఆదివాసీ జేఏసీ నాయకులు దగ్గరుండి చేయిస్తున్నారు. ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. కరకగూడెం మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహంకు పూలమాలవేసి ఆదివాసుల సాంప్రదాయమైన డోలు వాయిద్యాలు, కొమ్ము డాన్స్ నృత్య కార్యక్రమాలతో ర్యాలీగా భట్టుపల్లి గ్రామపంచాయతీలోని కొమరం భీమ్ సెంటర్ వద్దకు రావడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఆదివాసీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నాయకులు ప్రతి ఇంటి నుంచి చిన్న, పెద్ద బయలుదేరి ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చంద రామకృష్ణ, కలం సంపత్, పాయం ప్రభాకర్, పోలేబోయిన ప్రభాకర్, సాంబ, పాయం నరసింహారావు, జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోధనా తీరును పరిశీలించాలి

**- ఇష్టానుసారంగా వ్యవహరించడం మానుకోవాలి**
**- ఐటిడిఏ పిఓ రాహుల్**



ప్రజాపక్షం/భద్రాచలం : ఉద్దీపకం 02 వర్క్ బుక్‌ను విద్యార్థులకు ఏవిధంగా బోధిస్తున్నారో పరిశీలించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. గురువారం ఐటిడిఏ సమావేశ మందిరంలో పిఏపెచ్‌ఎం, హెచ్‌ఎంలతో గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో అమలవుతున్న మెను, జరిగే పరిణామాలపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ 3,4,5 తరగతుల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వర్క్ బుక్ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. నేర్చుకున్న దానిపై పరీక్షలు నిర్వహించాలన్నారు. మార్కులు సారిగా రాని పిల్లలకు మరో సారి బోధించాలన్నారు. గత 15 రోజులుగా గిరిజన సంక్షేమ పాఠశాలల్లో కొన్ని పరిణామాలు జరుగుతున్నాయని, పాఠశాలల్లో ఆధిపత్యం కోసం ఇటువంటి వ్యవహారాలను ఉసిగొల్పుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని అంతా ఐకమత్యంగా ఉండి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ప్రతి సమస్య సిఎంఓ వరకు పోతుందని, మంత్రులు, ఎంఎల్‌ఏలు కూడా పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. మెనూపై ఎక్కువ ఫోకస్ పెడుతున్నారని, పిల్లలకు అన్ని ప్రయోజనాలు చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్లో మెస్ కమిటీలు నియమించి సోమవారం నాటికి అందజేయాలన్నారు. ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లో సమస్యలు పరిష్కారానికి అంతా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిడి మణెమ్మ, ఏసి ఎంఓ రమేష్, అశోక్, చంద్రమోహన్, రాధమ్మ, పిఏపెచ్‌ఎంలు,హెచ్ ఎంలు డిడి ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధిలో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు

**రూ.86,069 రికవరి కి ఆదేశాలు జారీ**
**ప్రజావేదిక ముగింపులో డీఆర్డీఏ అడిషనల్ పీడీ శిరీష**



ప్రజాపక్షం/నేలకొండపల్లి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కు చెందిన సామాజిక తనిఖీ నివేదికల పై మండల పరిషత్ కార్యాలయంలో గురువారం తో ప్రజావేదిక ముగిసింది. రెండు రోజుల పాటు సుదీర్ఘంగా జరిగిన సామాజిక తనిఖీ ఫోరమ్ లో వివిధ పంచాయతీలలో జరిగిన వాటికి సంబంధించి రికవరి కి ఆదేశించారు. మండలం లోని 32 గ్రామపంచాయతీలలో 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు జరిగిన పనుల పై గ్రామాల వారీగా సోషల్ ఆడిట్ నిర్వహించిన పనుల పై సామాజిక తనిఖీ నిర్వహించారు. రెండు రోజుల పాటు ప్రజావేదిక ను నిర్వహించారు. వీటిలో పలు గ్రామాలలో మస్టర్ల నమోదు లో దిద్దుబాటు ఉన్నట్లు గుర్తించారు. మరి కొన్ని పంచాయతీలలో ఉపాధినిధులతో నాటిన మొక్కలు ఎండిపోయినట్లు తేలింది. పంట కాలువలు చెత్తచెదారం తో నిండి ఉన్నట్లు నివేదికలో వివరించారు. ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుల కు రూ.47 వేలను జరిమానా, రూ.26,102 లను రికవరీ చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ నుంచిరూ.12,967 రికవరీ చేయాలని ఆదేశించారు. మొత్తం వివిధ లోపాల పై రూ.86,069 లను రికవరి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ పీడీ శిరీషా మాట్లాడారు. ఉపాధిలో అక్రమాలను సహించేది లేదని హెచ్చరించారు. ఉపాధి పనులను ప్రతీఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ శ్రీదేవి, అంబుస్మేన్ రమేష్, డీవీవో సక్రియ, ఏవీఓ పవన్, వీరయ్య, ఎస్ఆర్ పీ చెన్నకేశవ్ లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, ఈజీఎస్ ఏపీవో సునీత, ఈసీ శేషగిరిరావు పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# అక్రమ ఇందిరమ్మ ఇల్లు తొలగించిన కూసుమంచి ఎంపీడీవో

ప్రజాపక్షం/కూసుమంచి: మండలంలోని కూసుమంచి గ్రామంలో అక్రమంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లును గుర్తించి కూసుమంచి ఎంపీడీవో ఎం రామచంద్రరావు ఇందిరమ్మ అర్హత జాబితా నుండి తొలగించినట్లు గురువారం తెలిపారు. గత నెల జూలై 30వ తారీఖున ఇల్లు ఉన్న వారికే మళ్లీ ఇల్లు, గృహ నింబధనలకు తూట్లు, మండల పరిషత్ అధికారుల నిర్వాహకం, ఎంపీడీవో కోటా అంటూ ప్రచారం, పంచాయితీ కార్యదర్శి నీరజా వివరణతో ప్రజాపక్షం పేపర్‌లో వచ్చిన కథనం కు స్పందించిన కూసుమంచి ఎంపీడీవో వారం రోజులుగా వాస్తవాలను పరిగణలోకి తీసుకొని ముదిగొండ మండలంలోని వల్లభి గ్రామానికి చెందిన ఏనుగుల సుహాసిని ఆమె భర్త భాస్కర్‌కు ఇల్లు ఉన్నట్లు గుర్తించి ఎంపీడీవో గురువారం నాడు అక్రమంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లును ఇందిరమ్మ అర్హత జాబితా నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ఎంతో ప్రతిష్టాత్మకంగా నియమ నిబంధనలతో నిర్వహిస్తున్నామని, అక్రమంగా ఎవరైనా తప్పుడు సమాచారాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించకుండా వారిని అర్హత జాబితా నుండి తొలగిస్తామని నిజమైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లను పారదర్శకంగా అమలు చేస్తామని తెలిపారు.

**లక్షల రూపాయల రికవరీపై...**

కూసుమంచిలో అక్రమంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లుకు బేస్మెంట్ బిల్లు లక్ష రూపాయలు డ్రా చేసిన సదరు వ్యక్తిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# రైతులకు యూరియా కష్టాలు తీరేదెన్నడో..!?

**-సొసైటీ కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్న రైతులు**




ప్రజాపక్షం/కారేపల్లి: సింగరేణి మండలంలో ఖరీఫ్ సాగు ఉధృతంగా కొనసాగుతున్న వేళ యూరియా కొరత రైతులకు తలనొప్పిగా మారింది. మండలంలో రైతులు సొసైటీ ఆఫీసుల వద్ద తెల్లవారుజాము నుండే క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయినా సరిపోయేంత యూరియా సరఫరా లేకపోవడంతో రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఒక పక్క వరి నాట్లు పడుతున్న వేళ, పత్తి పూత పిందె దశకి చేరుకున్న వేళ సకాలంలో యూరియా వేసే అవసరం ఉన్నా, యూరియా ఎరువు అందకసాగు నిలిచిపోయే పరిస్థితి కనిపిస్తోంది. ఉదయం 5గంటలకి వస్తే, మధ్యాహ్నం అయినా ఒక బస్తా చేతికి రావటం కష్టమైపోతుందని రైతులు వాపోతున్నారు. ఎడారిలో త్రాగు నీటి కోసం ఎదురుచూసినట్లు యూరియా కోసం రైతులు ఎదురుచూపులు చూస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని, ఎరువుల సరఫరాలో పారదర్శకత, సకాలంలో అందుబాటులో ఎరువులు తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. ఒక పక్క ప్రైవేట్ దుకాణాలలో యూరియా దొరకకోవడంతో రైతులు చేసేదేమీ లేక సహకార పరపతి సంఘాలకు పరుగులు పెడుతున్నారు. మండలం మొత్తంలో ఒక్క సహకార పరపతిలోనే యూరియా లభించడంతో చేసేదేమీ లేక రైతులు వ్యవసాయ పనులు వదిలేసి యూరియా కోసం క్యూలైన్‌లో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉదయం ఐదు గంటలకు వచ్చిన రైతులు యూరియా దొరకక రెండో రోజు కూడా క్యూలైన్‌లో నిలబడితే తప్ప దొరకని పరిస్థితి సింగరేణి మండలంలో నెలకొంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యూరియా నిల్వలను ఉండేలా కొరత లేకుండా చూడాలని రైతులు వాపోతున్నారు. ఈమధ్యకాలంలో జిల్లా కలెక్టర్ పర్యటనకు వచ్చిన వ్వుడు యూరియా కొరత ఎక్కడా లేదని చెప్పారు కానీ యూరియా కొరత సింగరేణి మండలంలో విపరీతంగా ఉందని తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతులను యూరియా కొరత నుండి కాపాడాలని రైతులు వేడుకొంటున్నారు.

# మీసేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : ఇల్లెందు పట్టణంలోని మీ సేవా కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాలరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మీ సేవానుండి ప్రజలకు అందుతున్న సేవలు, నాణ్యతను. సిబ్బంది ప్రవర్తన, సేవల వేగవంతం వంటి అంశాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీ సేవా ద్వారా ప్రజలు ప్రభుత్వ సేవలుపొందేందుకు అనువుగా ఉంటాయన్నారు. కేంద్రానికి వచ్చిన ప్రజలతో సిబ్బంది పద్ధతిగా మెలగాలని చెప్పారు. ప్రధానంగా ఆదాయ ధృవీకరణపత్రాలు, రేషన్ కార్డులు, జనన,మరణ ధ్రువపత్రాలు, వృద్ధాప్య పెన్షన్లు కు సంబంధించిన దరఖాస్తులు వాటి పరిస్థితి క్రమబద్ధంగా ఉండాలన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా ఇ డిస్ట్రిక్ మేనేజర్ సైదేశ్వరరావు, తెలంగాణ గ్రీవెన్స్ అండ్ ట్రాన్సాక్షన్ సిస్టమ్ జిల్లా మేనేజర్ తదితరులుపాల్గొన్నారు.

# పంచాయితీలో కేంద్ర బృందం పర్యటన



ప్రజాపక్షం/పాల్వంచ : మండల పరిధిలోని పాయకారి యానంబైలు గ్రామపంచాయితీలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కేంద్ర బృందం సభ్యులు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయితీలోని ప్రభుత్వ కార్యాలయాలు, గుడి, చర్చి, గ్రామంలోని పారిశుద్ధ్యం,చెత్త సేకరణ, నిర్వాహణ, మరుగుదొడ్ల వినియోగం, నీటి సంరక్షణలో భాగంగా ఇంకుడు గుంతలను పరిశీలించారు. అనంతరం ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సబ్బుతో చేతులను కడగాలన్నారు. కాచి వడబోసి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు కే. జయంత్, ఎస్. రవిచంద్ర ( రీసెర్చ్ ఇన్వెస్ట్ గేటర్స్ ) ఎంపిడిఓ కే. విజయ భాస్కర్‌రెడ్డి, ఎస్‌బిఎం కన్సల్టెంట్ రేవతి, ఏంపిఓ చెన్న కేశవరావు, ఏపిఓ పోరండ్ల రంగా, టిఏ. సైదులు, కార్యదర్శులు మధు, శ్రీనివాస్, బాబూరావు, దేవ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.ఒ

# మంత్రాల నెపంతో హత్య



ప్రజాపక్షం/ఆళ్లపల్లి: మంత్రాలు చేస్తున్నాడని వ్యక్తిని చంపిన ఘటన గురువారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది సిఐ సత్యనారాయణ, ఎస్ఐ సోమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పెద్ద వెంకటపురం గ్రామ పంచాయితీ బూసరాయి గ్రామానికి చెందిన మడకం బీడ రాజు(35)ను మంత్రాలు చేస్తున్నాడని కొట్టి చంపారని తెలిపారు. నిందితులు మడవి రాజు, మొక్కటి చిన్న సోమయ్య, మొక్కటి భీమయ్య, వజ్జం గంగ, ఒక్కటి వెంకటేశ్వర్లు పరారీలో ఉన్నారని తెలిపారు. పరారీలో ఉన్న వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# సాయి ఎక్సలెంట్ స్కూల్‌లో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు

ప్రజాపక్షం/జూలూరుపాడు:




మండలంలోని సాయి ఎక్సలెంట్ పాఠశాలలో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సాయి ఎక్సలెంట్ పాఠశాల విద్యార్థులు నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ అలరించారు. విద్యార్థినులు పాఠశాలలోని సోదరులకు రాఖీ కట్టి సోదర భావాన్ని చాటుకున్నారు. ఆరెబోయిన హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థులు సోదర భావాన్ని కలిగి ముందుకు కొనసాగాలని, అన్నదమ్ములు అక్కచెల్లెళ్ల అనుబంధం చాలా విలువైనదన్నారు. అదే విధంగా విద్యార్థులు విద్యలో ముందుకు వెళుతూ ప్రతిభను సాధించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జక్కుల శివకుమారి, ఆరెబోయిన నాగలక్ష్మి , ఎస్ అశోక్‌కుమార్, పి నరసింహారావు, సత్యవతి, నబీన, అనిత, దుర్గ భవాని, సరిత, నవ్య, ప్రశాంతి, విద్య, వీణ, విజయ, కళ్యాణి, నందిని, రమేష్, అరుణ, రిచిత, స్వాతి, అరుణ, స్వాతి, అఖిల, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మనిషి దైవభీతితో ఉండాలి



ప్రజాపక్షం/భద్రాచలం : ప్రతి వ్యక్తి దైవభీతితో ఉన్ననాడు భగవంతుని ప్రసన్నత చేకూరుతుందని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం మాతలు కృష్ణవేణి, భావన అన్నారు. గురువారం ఐటిడిఏ పిఓను తనఛాంబర్లో కలిసి రాఖీ కట్టి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పరమాత్ముని యందు సంపూర్ణ నిష్ఠతో ఉన్ననాడు జీవితం శ్రేష్ఠంగా మారుతుందన్నారు. అనంతరం ఉద్యోగులకు రక్షా బంధన్ శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం బృందం సభ్యులు పాల్గొన్నారు.

# అయోధ్య మరణం బలహీన వర్గాలకు నష్టం






**-తుదిశ్వాస వరకు వీడని పోరాటతత్వం**
**-ప్రజా పోరాటాలే అయోధ్యకు నివాళి**
**-సంతాప సభలో**
**కూనంనేని, చాడ, పాషా, తెల్లం తదితరులు**









ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం :
పేదలు, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎర్ర జెండా ఎత్తిన బొల్లోజు అయోధ్య లేనిలోటు పేదవర్గాలు, కార్మికులకు ప్రజలకు తీరని నష్టమని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోద్య సంతాప సభ మణుగూరు మండల పరిధిలోని రామానుజ వరం గ్రామంలో గురువారం జరిగింది. ఈ సంధర్భంగా చాడా మాట్లాడుతూ.. తాను సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న రోజుల్లో చేపట్టిన ప్రజాపోరుయాత్ర చేసిన సమయంలో ఈ ప్రాంత సమస్యలపై ఆయోధ్య చక్కగ ఆవివరించారని చెప్పారు. పోడురైతులు పడుతున్న పలు సమస్యలను నేరుగా చూపించారని, సమస్యల పట్ల ఆయనకున్న అవగాహన, వాటిని పరిష్కరించటానికి ఆయన చేసిన కృషి పట్టు దల ఎంతో క్రమశిక్షణతో కూడుకొన్నదన్నారు. అదే క్రమ శిక్షణ, నిభద్దతతో పేదల,కార్మికుల, కర్షకుల, అన్ని వర్గాల ప్రజల సమస్యలను తీర్చటంలో ముందుండి పోరాడిన నాయకుడు అయోద్య అని, ఆయన మరణం ఈ ప్రాంత ఉద్యమానికి, ప్రజలకు తీరని లోటన్నారు. ఎక్కడైతే సమ స్యలు ఉన్నాయో అక్కడ అయోద్య ఉండేవారని, నిస్వా ర్థంగా పనిచేసేవారని, ప్రజల పక్షపాతిగా చివరి వరకు ఉన్నారని, అలాంటి నేత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం సిపిఐ శ్రేణులను తీవ్రవిశాదంలో ముంచిందని చెప్పారు. ఆయన కుటుంబానికి సిపిఐ ఎల్లప్పుడూ అండ దండగా ఉంటుందని చెప్పారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశి వరావు మాట్లాడుతూ కార్యదీక్ష, క్రమ శిక్షణ, నిబద్దత గల గిన నేత అయోధ్య అన్నారు. 40 ఏళ్లపాటు ఈ ప్రాంతంలో ఉధ్యమాన్ని నిర్మిస్తూ ఎన్నో ఆటుపోట్లను సైతం తట్టుకున్నా రని, ఆఖరికి నక్సలైట్లతో ప్రాణహానీ ఉందని తెలిసినప్పటికీ జాగ్రత్తలు తీసుకుటూనే పార్టీ నిర్మాణం లో కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఒక దశలో అప్పటి ఈ ప్రాంత నక్స లైట్ పార్టీ అయోధ్యను అడువుల్లోనికి తీసుకెళ్లి చంపుతా మని, బెదిరించారని, సిపిఐ వల్ల ఈప్రాంతంలో అనేక గ్రామాలు వెలుస్తుండటంతో జనసంచారం పెరిగి అడవులు తగ్గిపోతున్నాయని, తద్వారా నక్సలైటు ఉధ్యమానికి చోటు వచ్చే ప్రమాదం ఉందని, ఇక్కడి నుండి వెళ్లిపోవాలంటూ తపాకీ తలపై పెట్టినప్పటికీ జంకు లేకుండా చావనన్న చస్తాను కానీ ఎర్రజెండాను విడిచి వెళ్లే ప్రసక్తే లేదని తెగేసి చెప్పిన ధీశాలి అయోధ్య అని అన్నారు. ఈ ప్రాంతంలో అనేక భూ పోరాటుల చేపట్టిన పేదకు ఇండ్లు, భూములు పంచారని, ప్రధానంగా బిటిపిఎస్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి యువతకు ఉద్యోగాలు ఇప్పించడంలోనూ, బిటిపి ఎస్ ఏర్పాటు వల్ల భూములు కోల్పోయిన నిర్వాసితులకు సముచితమైన పరిహారం ఇప్పించడంలో ఆయన చేసినకృషి తరతాల వరకు మరువలేనిదన్నారు.బూర్గంపాడు నియోజ కవర్గం ఉన్నరోజుల నుండి నేటి పినపాక నియోజకవర్గంగా రూపాంతరం చెందిన నాటి వరకు ఆయన పార్టీ కోసం చేసిన కృషి మరువలేదని, ఆ నాటి రోజుల్లో సిపిఐ ఎంఎల్ ఏలను గెలిపించడంలో కీలక భూమిక పోషించారని, సింగ రేణి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేసేవారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఖమ్మం జిల్లా పరిషత్ పైస్ చైర్మ న్‌గా పనిచేసి ఈ ప్రాంతాభివృద్ధికి పాటుపడ్డారని, ఎలాంటి క్లిష్టమైన పరిస్థితులు ఎదురైనా ఎర్రజెండాను కిందపడనివ్వ లేదన్నారు. అలాంటి అయోధ్య నేడు ఎర్రజెండా కప్పుకుని అందర్నీ శోక సంద్రములో ముంచి వెళ్లిపోయారని చెప్పారు. భౌతికంగా అయన మన మధ్య లేకున్నప్పటికీ ఆయన చూపిన మార్గం కళ్లముందే కదలాడుతోందని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేసిన నాడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లని చెప్పారు. అయోధ్య మృతి చెందారనే విషయాన్ని ఇప్పటికీ నమ్మలేకుండా ఉన్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. ఒకానొక దశలో పాషా కంటతడి పెట్టుకున్నారు. మారుమూల ప్రాంతం నుండి రాష్ట్ర స్థాయికి ఎదిగిన నేత అయోద్య అని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలన్నారు. సిపిఐ జిల్లామహాసభలు అశ్వారావుపేట లో జరిగిన సమయంలో అయోధ్య మాట్లాడిన తీరు అందర్నీ ఆలోచింపజేసింద న్నారు. జిల్లా మూడో మహాసభల్లో అమర వీరుల స్మారక జ్యోతిని అందుకున్నారని గుర్తు చేశారు. ప్రజా సమస్యల పట్ల ఆయనకున్న అవగాహన, వాటి పరిష్కారం దిశగా చేసే కృషి ఎప్పటికీ మరువలేనిదని చెప్పారు. బిటిపిఎస్ ఏర్పాటుకు చేసిన కృషికి, నిర్వాసితుల సమస్యల పరిష్కారా నికి ఎనలేని కృషి చేశారని చెప్పారు. పోడు భూములు సాగుదారులకు పట్టాలిప్పించారని, భూ పోరాటాలు చేసి అనేక ఎకరాలు పేదలకు పంచారని, ఈ ప్రాంతంలో పలు గ్రామాలు నిర్మించారని చెప్పుకొచ్చారు. కమ్యూనిస్టు పార్టీ ఓ మంచి నేతను కోల్పోవడం దురదృష్ట కరమని, ఆయన ఆశయాల సాధనకు పాటుపడుతూ ఆయనచూపిన మార్గాన్ని ఆనుసరించాలని పిలుపునిచ్చారు. అయోధ్య కుటుంబానికి సిపిఐ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. భద్రాచలం ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంక ట్రావు మాట్లాడుతూ సిపిఐ లో మంచి నేతగా గుర్తింపు ఉన్న అయోద్య లేకపోవడంతో ఆ పార్టీ పోరాటాలని నష్టమే అన్నారు. ఈ ప్రాంతలో ఆయన చేసిన అనేక పోరాటాలు పలు సందర్భాల్లో చర్చకు వస్తుంటాయని, ఆయన పేదల పట్ల చూపించే అప్యాయత. వారి సమస్యల పరిష్కారానికి చూపే కృషి ఎప్పటికీ మరువలేనిదన్నారు. అనంతరం బిఆ ర్‌ఎస్ పినపాక మాజీ ఎంఎల్‌ఏ, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మాట్లాడుతూ పినపాక ప్రాంతంలో ఉధ్య మాల నేతగా ఉన్న ఆయోధ్యలాంటి నాయకుడు మృతి చెందడం బాధాకరని చెప్పారు. 40 సం.లుగా కమ్యూనిస్టు పార్టీనే నమ్ముకుని కడదాకా ఆదే పార్టీలో ఉండి నిబద్దత గల నేతగా గుర్తింపు పొందారన్నారు. పేద ప్రజల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించి వారి భవిష్యత్‌కు బాటలు వేశారన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ ఈ ప్రాంత సింగరేణి సమస్యల పట్ల సాను కూలంగా స్పందిస్తూ కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహించారని, సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశారని చెప్పారు. ఆయనలేని లోటు సింగరేణి ఓబి కార్మి కులకు తీరనిదన్నారు. బొగ్గు మురా కార్మికుల పక్షాన నిల బడి వారి హక్కులను కాపాడటంలో క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటే శ్వర్లు మాట్లాడుతూ పోరాట పటిమను గుర్తు చేశారు. రామానుజవరం మాజీ సర్పంచ్ బాడిస సతీష్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షులు పిర్నాకి నవీన్, బిఆర్‌ఎస్ మాజీ జెడ్పిటిసి పోశం నర్సింహారావు, టిడిపి నాయకులు వాసిరెడ్డి చలపతి రావు, వట్టం నారా యణ, సిపిఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, మిర్యాల రంగయ్య, మున్నా లక్ష్మి కుమారి, సరెడ్డి పుల్లారెడ్డి, దుర్గ్యాల సుధాకర్, రావులపల్లి రవి, ఎస్‌డి సలీం, కమటం వెంకటేశ్వరరావు,కిలిమి ఎల్లారెడ్డి, జక్కుల రాజాబాబు, వైరాంగోపాల్, జంగం మోహన్ రావు, వీశం శెట్టి పూర్ణచంద్ర రావు,అడుసుమల్లి సాయిబాబు, సుధాకర్, శ్రీనివాస్, రత్న కుమారి, రాంబాబు, విజయలక్ష్మి , పద్మ, వీరభద్రం, సిద్దెల హుస్సేన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



